# భారత రాష్ట్ర సమితి
# BHARAT RASHTRA SAMITHI
Office : Telangana Bhavan, Road No : 10, Banjara Hills, Hyderabad 500 034.


తేదీ: 17-03-2026

శ్రీ పైలెట్ రోహిత్ రెడ్డి గారికి
మాజీ శాసనసభ్యులు,
భారత రాష్ట్ర సమితి.

**విషయం: మీరు పాల్గొన్న పార్టీలో మాదకద్రవ్యాల వినియోగం ఆరోపణల గురించి షోకాజ్ నోటీసు**

వివిధ మీడియా నివేదికలు మరియు ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా, హైదరాబాద్ పరిసర ప్రాంతంలో జరిగిన ఒక సమావేశంలో మీరు హాజరై ఉండగా అక్కడ మాదకద్రవ్యాలు వినియోగించబడ్డాయని ఆరోపణలు వెలువడిన విషయం పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చింది. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి మరియు ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళన కలిగించాయి.

భారత రాష్ట్ర సమితి పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగి ఉంది. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాల లేదా మత్తు పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండడాన్ని పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది.

పై సంఘటనలో మీ హాజరు మరియు ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చి పెట్టడమే కాకుండా పార్టీ ప్రతిష్ట, మరియు విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశం కలిగించాయి.

పై విషయాలను దృష్టిలో ఉంచుకొని, పార్టీ అధ్యక్షులు శ్రీ కేసీఆర్ గారి ఆదేశం మేరకు, ఈ నోటీసు అందిన తేదీ నుండి 7 రోజులలోపు మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై మీ జవాబు స్పష్టంగా వివరిస్తూ సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించవలసిందిగా మిమ్మల్ని ఈ నోటీసు ద్వారా ఆదేశిస్తున్నాం.

ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు మీరు పార్టీ కార్యక్రమాలు మరియు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండవలసిందిగా ఆదేశిస్తున్నాం.

ఈ నోటీస్ గడువు లోపు సంతృప్తికరమైన వివరణ సమర్పించడంలో విఫలమైతే, పార్టీ రాజ్యాంగం మరియు నియమావళి ప్రకారం మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు ఎటువంటి అదనపు నోటీసు లేకుండానే తీసుకోబడతాయని గమనించగలరు.

BHARAT RASHTRA SAMITHI TELANGANA BHAVAN HYDERABAD TELANGANA STATE

భవదీయులు,
17/03/2026
సోమ భరత్ కుమార్
ప్రధాన కార్యదర్శి
పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు